


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 3 ఆగష్టు 2025 పేజీలు 8


# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

- బిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తికాలే
- డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క
- చికెను, చేపల ఫ్రై తినడానికి రాలే అభివృద్ధిపై మాట్లాడుతున్న అంటూ ఎంపీ మల్లు రవి ఫైర్



**కోడేరు (కొల్లాపూర్), చిన్నంబావి, వనపర్తి, మేజర్‌న్యూస్:** పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, బిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ముందుగా ఆయన మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్టూరులో 2.2 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించి, వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేదలకు ఇదిఎంతో గర్వించదగ్గ విషయం అని, నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని అన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, అలాగే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తు మహిళలకు భరోసా కల్పిస్తుంది అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో కెసిఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని కవిత అన్నారని అన్నారు. అలాంటి దయ్యాలు వున్న బిఆర్ఎస్‌ను నేడు ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. అలాంటి బిఆర్ఎస్‌కు నేడు ప్రజలు ఓటు వేయరని ఇది గుర్తించాలని ప్రజలకు సూచించారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఇక్కడ చికెను చేపల ఫ్రై తినడానికి రాలే అభివృద్ధిపై మాట్లాడుతున్నానని నన్నే మాట్లాడడం ఆపమంటారా అంటూ ఎంపీ మల్లురవి ఫైర్ అయ్యారు. అదేవిధంగామంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నేడు రేషన్ కార్డులు లేనివారిని గుర్తించి 5000 రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నమన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. మాట ఇచ్చిన ప్రకారం మాదాసి కురుమలకు ఎస్సీ సర్టిఫికెట్ యిచ్చే హామీ నెరవేర్చామన్నారు. అలాగే వాల్మీకి కులస్తుల సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో కొన్ని చోట్ల గతంలో మూతపడిన బ్యాంకులను తెరిపించాలని ఆయన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కోరారు. అనంతరం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ నేడు ప్రజా పాలనలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే రేషన్ కార్డులు లేనివారికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్న మన్నారు. ప్రజాపాలనలో ప్రజలు 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పొందుతున్నారు. మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణంకు అయ్యే ఖర్చు 6,680 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తున్నామన్నారు. నియోజక్ వర్గానికి 3,500 ఇండ్లు మంజూరు అవుతున్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు అన్నారు. కాంగ్రెస్ హయాంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. నీటి వాటాలో తెలంగాణ వాటా తేల్చిన తర్వాతే బనకచర్ల కట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆయన సవాలు విసిరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించి వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు మంజూరైన రేషన్ కార్డులను, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, జగదీశ్వరరావు, విష్ణువర్ధన్ రెడ్డి, సరిత తిరుపతయ్య తదితరులు ఉన్నారు.





## బి.సి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలోని సారిక టౌన్ షిప్‌వద్ద ఏర్పాటు చేసిన భూత్పూర్ మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బి.సి.సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ విజయేందిర బోయి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వఉంచిన సన్నబియ్యం, నిత్యావసర సరుకులను పరిశీలించారు. మెనూబోర్డును పరిశీలించి, మెనూకు అనుగుణంగా భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. 5,10వ తరగతి విద్యార్థినిలతో మాట్లాడారు. ఎలాచదువుతున్నారు. వసతులు ఎలా ఉన్నాయి, భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి చర్చించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.

## అర్హులందరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం

**లింగాల, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ప్రజాపాలనలో పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అయినా రేషన్ కార్డులను ఇవ్వడంతో పేదల కల సహకారమైందని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని అర్హులందరికీ రేషన్ కార్డులు అంద జేయడమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు.శనివారం మండల కేంద్రమైన లింగాలలోని శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డుల ప్రొసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందించడం జరిగింది. లింగాల మండలానికి 183 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా,1138మంది రేషన్ కార్డులలో అదనంగా కుటుంబ సభ్యులను చేర్పించినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల కల కాంగ్రెస్ ప్రజా పాలనతోనే నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పాండు, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్ ,మాజీ సింగిల్ అధ్యక్షులు కొండల్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, ముక్తార్ ,మల్లయ్య, సత్రం రాజు, లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ రెడ్డి ఉల్లంగోండ్ల రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, విజయలక్ష్మి,నందిని, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వస్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ప్రగతికి కొత్త అధ్యాయం

- 'ప్రతి గ్రామం, ప్రతి పాఠశాలకు వసతులు అందించడమే లక్ష్యం' : ఎంపీ డీకే అరుణ ప్రకటన
- విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండలంలోని వస్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధునాతన సైన్స్ ల్యాబ్ అదనపు తరగతి గది నిర్మాణానికి ప్రధాన మంత్రి నిధుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన మద్దతుతో శనివారం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, పీఎం నిధుల నుంచి 27 లక్షలతో నిర్మించిన విద్యార్థులకు ఉపయోగపడే తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి భూమి పూజ చేశారు. సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రతి గ్రామంలోనూ విద్యా వసతులు మరింత బలపడేలా, కేంద్రం అన్ని విధాలుగా మద్దతు ఇస్తోంది" అని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, "జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను మోడర్న్ సదుపాయాలతో అభివృద్ధి చేయడం మా కర్తవ్యం" అని పేర్కొన్నారు. ఈ పాఠశాలకు 27 లక్షల నిధులు మంజూరు చేసినందుకు ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీది, నాది పార్టీలు వేరైనా మా సంకల్పం

మిగతా 2లో

## వస్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ప్రగతికి కొత్త అధ్యాయం

(మొదటిపేజీ తరువాయి)

విద్యాభివృద్ధి అని స్పష్టం చేశారు. గత రెండు రోజుల క్రితం ఎంపీ అరుణమ్మతో కలిసి జడ్చర్లకు బైపాస్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గట్కరిని కోరడం జరిగిందని ప్రస్తావించారు. అలాగే ఉపాధ్యాయులు అడిగినట్లుగా పాఠశాలకి డైనింగ్ హాల్, వంటగదికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు అందరూ బాగా చదివి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో రాజు యూపీ, ఎంపీడీవో గీతాంజలి, ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చారకొండ నుంచి రాంపురం రోడ్డు పనులు ప్రారంభం

### - అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్



**చారకొండ: మేజర్ న్యూస్:** మండలంలో శనివారం చారకొండ నుండి రాంపురం వరకు బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి కింది బాలరాం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి చంద్రాయన్ పల్లి, రాంపురం ప్రజలు చారకొండ గ్రామానికి రావడానికి రోడ్డు సౌకర్యం సరిగా లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో రామాపురానికి బీటీ రోడ్డు మంజూరు కావడం అలాగే రోడ్డు మరమ్మతులు పనులు మొదలు పెట్టడం పట్ల ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ ఎరుకలి గణేష్ గౌడ్, సిరిసనగండ్ల మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పసుల వెంకట్ రెడ్డి సందీప్ రెడ్డి, కళ్ళు సురేందర్ రెడ్డి, కుకుడాల శ్రీనివాసులు ,రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చిన్నపిల్లలకు అన్నప్రాసన చేసిన అంగన్వాడీ టీచర్లు,తల్లులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శనివారం రోజు పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది ఏఎన్ఎం ఆశ అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొనడం జరిగింది తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది.అంగన్వాడి టీచర్ జ్యోతి,ఏఎన్ఎం సుగుణ, ఆశ వర్కర్ లక్ష్మి, ఆశా వర్కర్ సునీత, అంగన్వాడీ టీచర్ విజయభారతి, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, తల్లులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## 4.5, 6,7 తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోనీ ఇందిరా పార్కు వద్ద 72 గంటల నిరాహార దీక్షలు




**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** 4 5 6 7. 72 గంటల నిరాహార దీక్ష తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కౌకుంట్ల కవిత నిర్వహించడం జరుగుతుందని ఈ నిరాహార దీక్షకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ విజయేంద్ర సాగర్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్నగర్ పట్టణంలోని పత్రిక విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా 42 శాతం రిజర్వేషన్లు పరుస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని మరిచిపోయారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కామారెడ్డి డెకరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ మాటను వెంటనే అమర పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకట్రామూర్తి, తెలంగాణ జాగృతి నేతలు శ్రీనిధి, గంగాధర్, నయుముద్దీన్, రాజేష్, శ్రీనివాస్ వెంకటయ్య, రవికుమార్ మహేందర్ జి తదితరులు పాల్గొన్నారు

## మేడికొండలో 'బాల సభ' ఘనంగా నిర్వహణ



**ఐజ మేజర్న్యూస్:** మేడికొండ గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలల హక్కులు, సమస్యలు, వారి సమగ్రాభివృద్ధిపై అవగాహన పెంచే ఉద్దేశంతో బాలసభను ఆగస్టు 2న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీ (బాలల స్నేహపూర్వక గ్రామం)సాధనకు కీలకమైన వేదికగా నిలిచింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న మోడల్ గ్రామపంచాయతీ క్లస్టర్ ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం జాతీయ గేయంతో ప్రారంభమై, విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శన, ఆలోచనలు, సందేశాలతో ముందుకుసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులే అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యాంకర్లు, కమిటీలుగా ఏర్పడి సభను నిర్వహించడం ఆకట్టుకొంది. అనంతరం నిర్వహించిన చర్చలో విద్యార్థులు తమ అభిప్రాయాలను, అవసరాలను వ్యక్తం చేయగా, అధికారులు వాటి అమలుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఅధికారుల సందేశాలు మండల విద్యాధికారి దయాళ్ రాములు మాట్లాడుతూ,ఇలాంటి బాల సభల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్యలపై అవగాహన పెరుగుతుందన్నారు. చదువుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. విద్యార్థుల ప్రదర్శనలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా వారి ఆలోచనాశక్తిని, సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయి. మోడల్ గ్రామ పంచాయితీ క్లస్టర్ ప్రాజెక్ట్ జిల్లా సమన్వయకర్త పవన్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి గ్రామ పంచాయతీ స్థాయిలో సాధించడం అనివార్యమని, 9 ప్రాధాన్యతా అంశాలపై దృష్టిసారిస్తే సంపూర్ణ గ్రామాభివృద్ధి సాధించవచ్చన్నారు. వాటిలో పిల్లల సమగ్రాభివృద్ధి కీలక అంశమని తెలిపారు. గ్రామాన్ని బాలలకు అనుకూల గ్రామంగా (చైల్డ్ ఫ్రెండ్లీ జిపి) తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నామని దీనికి పాఠశాల, గ్రామ పంచాయతీ, తల్లిదండ్రులు మరియు ఇతర భాగస్వాములందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు స్వయంగా వేదికపైకి వచ్చి మాట్లాడటం చూస్తే మాకు గర్వంగా ఉంది. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది" అని ప్రధానోపాధ్యాయులు పచ్చర్ల తిమ్మారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా, ఆనందంగా నేర్చుకునే వాతావరణం ఏర్పరిచామని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, హెల్త్ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి చెందారని ఆందోళన





**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన సాబేర్ (45) వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందారని శనివారం ఓ ప్రైవేటు ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యులు, బంధువులు డెడ్ బాడీతో ఆందోళన చేపట్టారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు సాబేర్ కు చాతిలో నొప్పి రావడంతో రాత్రి 1 గంటకు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని తెలిపారు, అక్కడ ఉన్న డాక్టర్లు ఈసీజీ, ఇతర పరీక్షలు నిర్వహించారని, అంతా బాగానే ఉంది ఇబ్బంది ఏమి లేదని డాక్టర్లు చెప్పడంతో ఇంటికి తీసుకెళ్లడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు, తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో గుండెపోటు రావడంతో సాబేర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు, వైద్యుల నిర్లక్ష్యంతో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరయ్యారు, డాక్టర్లు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతోనే నిండు ప్రాణం బలైందని మండిపడ్డారు, మెరుగైన వైద్యం అందిస్తే సాబేర్ మృతి చెందేవాడు కాదని కుటుంబ సభ్యులు ఆరోపించారు, ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కుటుంబానికి న్యాయం చేసే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు, కల్వకుర్తి సీఐ నాగార్జున, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై మాధవరెడ్డి, ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి, సిబ్బంది అక్కడికి చేరుకొని ఆందోళనకారులను చదరగొట్టారు, అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి ఆందోళన ను విరమింప చేశారు.

## ప్రమాదకరంగా మారిన కల్వర్ట్



**తెలకపల్లి మేజర్న్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని దాసుపల్లి గేటు సమీపంలో వాగుపై నిర్మించిన కల్వర్టు నిర్మాణం ప్రమాదకరంగా మారింది, మొక్కుబడిగా చేపట్టిన కల్వర్టు నిర్మాణం ఒకపక్కరి విట్మెంట్ కూలి పోయి మరోపక్క కంపచెట్లు పెరిగి వాహనదారుల రాకపోకలకు తీవ్ర ప్రమాదకరంగా మారింది. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే పరిస్థితి లేదు. ఇప్పటికైనా కల్వర్టు రివర్మెంట్ పనులు సరి చేస్తూ, కంపచెట్లు తొలగించి కల్వర్టు విస్తరణ పనులు నిర్మించాలని, వాహనదారుల రాక పోకలకు ఏర్పడిన ఇబ్బందులు తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దాసుపల్లి గేట్ నుంచి దాసు పల్లి ఊరిలోనికి వెళ్లే అడ్డదారిలో రెండు కిలోమీటర్ల మధ్య దూరంలో ఈ కల్వర్టు నెలకొంది. కొంతమంది వ్యక్తులు స్వార్థపరంగా కాంట్రాక్టు లభించుకొని మొక్కుబడి మరమతులు చేపట్టారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కల్వర్టు పనులను సరిదిద్ది రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సరిచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎర్ర అంజయ్య



**పెద్ద మందడి మేజర్న్యూస్:** చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల కళాశాల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారినీ ప్రోత్సహించాలని. మానవజాతి మనగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య సూచించారు.శనివారం పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాలను వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేపట్టడం జరిగింది. కళాశాల అధ్యాపకులతో మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని గ్రూపుల విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించడం, అధ్యాపకుల యొక్క రోజువారి టీచింగ్ డైరీ పరిశీలించి, అకాడమిక్ ఇయర్ ప్లాన్ పాఠ్యప్రణాళికను పరిశీలించడం జరిగింది. అన్ని రికార్డుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ, విద్యార్థుల పట్లశ్రద్ధ వహించి, బోర్డ్ఆఫ్ ఇంటర్మీడియట్ వారు సైన్స్ విద్యార్థులకు మరియు ఆసవి విద్యార్థులకు కల్పించిన ఫిజిక్స్ వల్ల, ఖాన్ వాలా అకాడమి క్ వారి యొక్క క్లాసును రెగ్యులర్గా విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు అందించాలని, ప్రతి విద్యార్థి ఆ క్లాసు వినేటట్లుగా మీ వంతు ప్రయత్నం చేయాలని తెలియజేశారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని, కళాశాల స్టాఫ్ మెంబర్స్ సమయపాలన పాటిస్తూ విద్యార్థులు తెలియజేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులతో కలిసి కళాశాల మైదానంలో మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటడం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కళాశాలలో ఉంటుందని, మొక్కలు నాటడం వల్ల మంచి ఆక్సిజన్, వివిధ రకాల మొక్కల వల్ల పండ్లను మనం పొందవచ్చు అని ప్రతి విద్యార్థి బాధ్యతగా మొక్కను పెరగడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీమ్సేన్, అధ్యాపకులు శాంతి రెడ్డి, ప్రవీణ్ కుమార్, తిరుపతయ్య, చెన్నకేశవులు, మహేందర్, రఘు, నరసింహస్వామి, బోధినేతర సిబ్బంది శ్రీనివాసులు, మంజులమ్మ, రహీం, శ్రీనివాసులు, రాజశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
3 ఆగష్టు 2025

## ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తిరుమలయ్య గుట్టను ఏర్పాటు చేద్దాం : సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణ సమీపాన గల తిరుమలయ్య గుట్టపై ఉన్న తిరుమలయ్య స్వామిని దర్శనం చేసుకున్న వనపర్తి జిల్లా ఐక్యవేదిక బృందం శ్రావణమాస రెండవ శనివారం రోజున వనపర్తి ఇలవేలుపూ తిరుమలయ్య గుట్టపై తిరుమలనాథ స్వామి దర్శనార్థం వెళ్లిన ఐక్యవేదిక సభ్యులకు నిస్వార్ధ ఆర్గనైజేషన్ వారు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని పరిచయం చేయాలని కోరడంతో ప్రజలకు ప్లాస్టిక్ వద్దని, బట్ట బ్యాగు లేని ముద్దని ప్రచారం చేయడం జరిగింది. ఆ తరువాత తిరుమల స్వామిని దర్శించుకొన్న సతీష్ యాదవ్‌కు పూజారులు స్వాగతం పలికి పూజ చేసి దీవెనలు ఇవ్వడం జరిగింది. అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ,వనపర్తి ప్రజలకు ఆయురారోగ్యాలు, దీవెనలు ఇవ్వాలని కోరుకోవడం జరిగింది అలాగే అవినీతిపరులను అంతమొందించాలని మొక్కుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికలలో అవినీతిపరులను ఓడించాలన్న మా లక్ష్యానికి బలం చేకూర్చలని స్వామిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు పాండు సాగర్, గౌని కాడి యాదయ్య, నాగరాజు, రామస్వామి, శ్రీను, నిస్వార్థ ఫౌండేషన్ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఎంజెపి విద్యార్థినీల ప్రతిభ






**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కల్వకుర్తి మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాల విద్యార్థినీలు ప్రతిభ చాటారని ఎంజెపి కళాశాల ప్రిన్సిపల్ యామిని తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగులో ప్రథమ బహుమతి సాధించి, తమ కళాశాల పేరును రాష్ట్రవ్యాప్తంగా మారు మృగేల చేశారన్నారు, ఇటీవల నిర్వహించిన ఈ పోటీలో జ్ఞానేశ్వరి, మానస, నాగలక్ష్మి, నందిని, అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలిచారని ఆమె తెలిపారు, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు శారీరక విద్య ఉపాధ్యాయురాలు పిడి బాలశ్రీ, లాలమ్మ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణమాసంలో శనివారం ప్రత్యేకంగా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కూడా పెద్ద ఎత్తున భక్తులు దేవాలయానికి వస్తున్నారని తెలిపారు. ఆలయ అర్చకులు మధుసూదనాచారి మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు రాయచూరు పట్టణానికి చెందిన దాసరయ్య గారి గోపాల్ రెడ్డి దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా ఈవో పూజలు నిర్వహించి దాతలను ఘనంగా సన్మానించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి, రవి ,చంద్రశేఖర రావు, వాల్మీకి పూజారులు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో రైతుల పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్‌ను చెట్లతీగలు పూర్తిగా కమ్మేస్తూ. మనుషులకు, జంతువులకు ప్రమాదంగా మారిందని సూర్య తెలుగు దినపత్రికలో శనివారం ప్రచురితమైన" ట్రాన్స్ ఫార్మర్‌ను కమ్మేస్తున్నా చెట్లతీగలు" అనే కథనానికి తక్షణమే స్పందించి విద్యుత్ అధికారులు శనివారం తగిన జాగ్రత్త చర్యలు చేపట్టారు.

## వీక్లీ పరేడ్‌లో పాల్గొన్న ఎస్పీ డి. జానకి





**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా పోలీసు కవాతు మైదానం లో శనివారం నిర్వహించిన వీక్లీ పరేడ్‌లో ఎస్పీ డి. జానకి పాల్గొన్నారు. సిబ్బందిని వ్యక్తిగతంగా కలిసి సమస్యలను అడిగి సూచనలు చేశారు. "పోలీసు విధుల్లో నిత్యం ఒత్తిడి, భౌతిక, మానసిక శ్రమ ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని కుటుంబంతో ఆత్మీయంగా గడపలన్నారు. అదనపు ఎస్పి ఎన్.బి.రత్నం, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏఆర్‌డిఎస్ పి శ్రీనివాసులు, కృష్ణయ్య, రవి, నాగేష్, సిబ్బంది పాల్గొన్నారు. పదవి విరమణ పొందిన వారిని సన్మానించిన ఎస్పీ : పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను శనివారం ఎస్పీడీ జానకి ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీసు శాఖలో సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులను జిల్లా పోలీసు శాఖ ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖలో వీరి సేవలు చిరస్మరణీయమని, రిటైర్మెంట్ అవుతున్న అధికారుల భవిష్యత్తు శుభమయం కావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి, ఏఆర్ అధనపు ఎస్పి, డిసిఆర్‌బిడిఎస్ పి,అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభం : నేరాల పరిశీలనలో ఆధునిక సాంకేతికతను వినియోగించి, న్యాయ నిపుణుల సహకారంతో నేర నిదానంలో వేగం, ఖచ్చితత్వం పెంచే మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ని ఎస్పిడి జానకి శనివారం ప్రారంభించారు. మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ ఎఫైర్స్ నుండి మహబూబ్ నగర్ జిల్లాకు కేటాయించగా, దానిని జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో ఆమె జెండా ఊపి ప్రారంభించారు. మొబైల్ వ్యాన్‌లో ఆధునిక ఫోరెన్సిక్ పరికరాలు, క్లూస్ టీమ్ కు అవసరమైన డివైజులు అందుబాటులో ఉంటాయని, తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని, ఆధారాలను సేకరించేలా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బీ. రత్నం, ఏఆర్, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి శ్రీనివాసులు, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ ఐ లు కృష్ణయ్య, రవి, నగేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంటుతో ప్రాణభయం

**- పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**- సరి చేయడంలో నిర్లక్ష్యం**



**ఐజ మేజర్‌న్యూస్:** విద్యుత్ వైర్లను సరిచేయడంలో విద్యుత్ అధికారులు చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన వాటిని సరి చేయడంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఐజ విద్యుత్ అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 200 ఇల్లు ఉన్న కనీసం కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారులు చాలా నిర్లక్ష్యం వహించారని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం బింగి దొడ్డి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న 12వ వార్డులో ఈ వార్డులో ఉన్న నివాసాలు ఏర్పడి ఇప్పటికీ 25 సంవత్సరాలు కావస్తున్నది అయినా ఇక్కడ నివాసాలు 200 పైగానే ఉన్నాయి కానీ ఇప్పటివరకు సి సి రోడ్లు కానీ కరెంటు స్తంభాలు కానీ కనీసం మట్టి కూడా వేయలేదు వర్షం వచ్చిందంటే ఈ కాలనీవాసులు చాలా ఇబ్బందికి గురవుతుంటారు ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటంటే కరెంటు పోల్స్ లేక నివాసాల పైన కరెంటు తీగలు వేలాడుతూ అక్కడ ఉన్న ప్రజలకు నివాసాలకు చాలా ఇబ్బందికరంగా మారింది మొన్న రాత్రి కరెంటు షాక్ కు గురై వారే ఆ నివాసం ఉన్న ఇంటి యజమాని సొంత ఖర్చులతో కట్టెతో ఫోల్ గా మార్చుకొని ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం జీవనం కొనసాగిస్తున్నాడు ఈ అయిజ మండలంలోని గతంలో ఇల్లు కూలి ఒక కుటుంబమే సర్వం కోల్పోయిన సంగతి అధికారులు మరిచినట్టుగా ఉన్నారు మరి ఈ ఇండ్లకు ఉన్నటువంటి కరెంటు తీగలు ఆ ఇంటి యజమానులకు చాలా ప్రాణభయంతో రోజురోజు జీవనం కొనసాగిస్తున్నారు ఈ సమస్యను కూడా విద్యుత్ ఏఈకి తెలియపరిచారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోలేదు మరి ఆ కుటుంబానికి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తార కాబట్టి ఇక్కడున్న ఏ ఈ వెంటనే చర్యలు తీసుకొని ఆ నివాసాలకు ఒక స్థిరమైన కరెంటు పోల్స్ వేసి ప్రజలకు ఎలాంటి కరెంటు భయం లేకుండా చేయాలని ఆ కాలనీవాసులు వేడుకుంటున్నారు అదేవిధంగా గ్రామంలో ఎవరు సర్పంచులు అయితే వారి ఇంటి చుట్టూ మాత్రమే సిసి రోడ్లు మట్టి రోడ్లు వేయించుకుంటున్నారు కానీ ఈ కాలనీలో ఇప్పటివరకు ఎలాంటి సిసి రోడ్లు కానీ డ్రైనేజీలు కానీ సరిగా లేవు మరి ఈ కాలనీవాసులు వారికి వీల యొక్క గోస పట్టదా అనిప్రజలు ఈ సందర్భంగా తెలియజేస్తు న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే వారి అభివృద్ధి మా లక్ష్యం అంటున్నారు కానీ మాటలకు మాత్రమే పరిమితమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన వారి అభివృద్ధికి ఏమాత్రం నోచుకోవడం లేదు. కాబట్టి వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని ఈ కాలనీవాసులు చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున రాబోయే కాలంలో ధర్నా చేస్తుందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నరసింహులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## నేడు ఉమ్మడి జిల్లా కవులు రచయితల డైరెక్టరీ ఆవిష్కరణ సభ

**- తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు ఖాజామైనుద్దీన్**

**పాలమూరు మేజర్‌న్యూస్:** నేడు ఉదయం 9 గంటలకు స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కవులు, రచయితల డైరెక్టరీ 2025 ఆవిష్కరణ సభ ఉంటుందని తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు ఎం.డి ఖాజా మైనుద్దీన్ శనివారం ప్రకటనలో తెలిపారు. సభకు తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కే. ఆనందచారి, విశిష్ట అతి థులుగా పాల్గొని అతిథులతో కలిసి డైరెక్టరీ ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు. జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు ప్రముఖ సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన పాల్గొంటారని పేర్కొన్నారు. ఆత్మీయ అతిథిగా వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఎం.డి. ఖాజా మొయినుద్దీన్ అధ్యక్షతన, తెలంగాణ సాహిత్య ప్రధానకార్యదర్శి కొప్పోలుయాదయ్య, ప్రచార కార్యదర్శి ప్రమోద్ కుమార్ సమన్వయం చేయనున్నారని, ఉపాధ్య క్షులు బాదేపల్లి వెంకటయ్య గౌడ్‌సభకు ఆహ్వానం పలకనున్నారని, కార్యద ర్శి కాళిదాసు వందన సమర్పణ చేయనున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కవులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం భోజన వసతి సదుపాయం కల్పించామన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

**- మోజెర్ల ఉద్యానవన కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పీడిగం సైదయ్య**

**- రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి ఎంపిక**



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాల ప్రాంగణంలోని ఉద్యాన డిప్లమా కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శివకుమార్ తెలంగాణ రాష్ట్ర స్థాయి షాట్ పుట్ పోటీలకు ఎంపిక అయ్యాడనీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. గత నెల జులై 29న రోజు వనపర్తి లో డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడా మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని అండర్/20 కేటగిరిలో షాట్ పుట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఆగస్టు 3, 4 తేదీలలో హనుమకొండ %జీచీ% మైదానంలో జరిగే అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, కళాశాలకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో డాక్టర్ షహనాజ్. పాలిటెక్నిక్ ఓ ఎస్ ఏ విద్య, ఫిజికల్ డైరెక్టర్ మహేష్ లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## సిగ్నల్‌గడ్డ దగ్గర బాదేపల్లికి రోడ్డు లేదు

**- నేను చదువుకున్న వాన్ని నావి దొంగ సర్టిఫికెట్లు కావు**

**- పాతబజార్‌కి వాహనాలు వెళ్లాలంటే సిగ్నల్ ఏర్పాటు చేయాలి**

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** జడ్చర్ల పట్టణంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల వలన సిగ్నల్ గడ్డ దగ్గర నుంచి పాత బజార్‌కి వెళ్లేందుకు రోడ్డు లేదని మరోసారి స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. తాను అధికార పార్టీలో ఉన్నానని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో తెలుసుకొనే ఈ విషయం మాట్లాడుతున్నానని అన్నారు. గతంలో ఉన్న ప్లాన్ ప్రకారం సిగ్నల్ గడ్డ దగ్గర పాత బజార్ కి వెళ్లాలంటే డివైడర్ ఉందని రాంగ్ రూట్ లో వెళ్తే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. భారీ వాహనాలు కూడా ఆ డివైడర్ నుంచి వెళ్లేందుకు వీలు లేదని అన్నారు. తాను చదువుకున్న వాడినని తనవి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు అని దొంగ సర్టిఫికెట్లు కావని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే పై ఛలోక్తులు విసిరారు. ఇప్పటికైన సిగ్నల్ గడ్డ దగ్గర విగ్రహాల ను తొలగించిన తర్వాత అక్కడ ఒక సిగ్నల్ ఏర్పాటు చేస్తేనే వాహనాలు వెళ్తా యని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరిని అడిగే వారు కాదని అన్ని తమ ఇష్టాను సారంగా చేసేవారని విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని అందుకే విగ్రహాల తొలగింపు కోసం అందరితో మాట్లాడుతున్నామనీ అన్నారు. త్వరలోనే విగ్రహాల తొలగింపు ఓ కొలిక్కి వస్తుందని అన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి : న్యాయమూర్తి నసీం సుల్తానా



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి నసీం సుల్తానా అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ కల్వకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడే ఉచిత న్యాయ సలహా లీగల్ సర్వీస్ సపోర్ట్ సెంటర్‌ను కల్వకుర్తి న్యాయమూర్తి కావ్య, తహసిల్దార్ ఇబ్రహీం, న్యాయవాదులతో తో కలిసి ప్రారంభించారు. ఉచిత న్యాయ సలహా కేంద్రంలో ప్రతి శుక్ర, శనివారాలలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలకు న్యాయపరమైన సలహాలు సూచనలు అందిస్తారని తెలిపారు, ఇతర వివరాల కోసం స్వేచ్ఛ రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ టోల్ ఫ్రీ నెంబర్‌కు 9246501211,994955052 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ప్రజలు తదితలు ఉన్నారు.

## ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఈ.వి.ఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి శనివారం తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీ లో భాగంగా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా గోడౌన్ సీల్ ను,సి.సి.కెమెరాలు,భద్రత పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు.జిల్లా కలెక్టర్ తో పాటు, ఎన్నికల డి.టి.జాఫర్,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

**- జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో పురుగు మందుల దుకాణాల్లో వ్యాపారులు అందరూ ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి సరైన అనుమతులు పొందిన విత్తనాలు ఎరువులు, పురుగు మందులను మాత్రమే అమ్మాలని రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలియజేశారు. ప్రతి రైతు కూడా కొనుగోలు చేసిన ఎరువులకు విత్తనాలకు పురుగు మందులకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలియజేశారు. రైతులు తీసుకున్న బిల్లులు సీజర్ పూర్తి అయ్యేవరకు భద్ర పరుచుకోవాలని తెలిపారు. ఏ వ్యాపారి అయినా ఎరువులు అధిక ధరలకు అమ్మితే కట్టే మీద చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మికతనికి చేసిన ఇంటర్మీడియట్ విద్యాధికారి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాలను వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఆకస్మిక తనిఖీ చేపట్టడం జరిగింది. కళాశాల అధ్యాపకులతో మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని గ్రూపుల విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించడం, అధ్యాపకుల యొక్క రోజువారి టీచింగ్ డైరీ పరిశీలించి, అకాడమిక్ ఇయర్‌ప్లాన్ పాఠ్యప్రణాళికను పరిశీలించడం జరిగింది. అన్ని రికార్డుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ, విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు సైన్స్ విద్యార్థులకు మరియు ఆసవి విద్యార్థులకు కల్పించిన ఫిజిక్స్ వల్ల, ఖాన్ వాలా అకాడమిక్ వారి యొక్క క్లాసును రెగ్యులర్గా విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు అందించాలని, ప్రతి విద్యార్థి ఆ క్లాసు వినేటట్లుగా మీ వంతు ప్రయత్నం చేయాలని తెలియజేశారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని, కళాశాల స్టాఫ్ మెంబర్స్ సమయపాలన పాటిస్తూ విద్యార్థులు తెలియజేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులతో కలిసి కళాశాల మైదానంలో మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటడం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కళాశాలలో ఉంటుందని, మొక్కలు నాటడం వల్ల మంచి ఆక్సిజన్, వివిధ రకాల మొక్కల వల్ల పండ్లను మనం పొందవచ్చు అని ప్రతి విద్యార్థి బాధ్యతగా మొక్కను పెరగడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీమ్సేన్, అధ్యాపకులు శాంతి రెడ్డి, ప్రవీణ్ కుమార్, తిరుపతయ్య, చెన్నకేశవులు, మహేందర్, రఘు, నరసింహస్వామి, బోధినేతర సిబ్బంది శ్రీనివాసులు, మంజులమ్మ, రహీం, శ్రీనివాసులు, రాజశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య హక్కును కాలరాస్తున్నారు

**- నోడల్ ఆఫీస్ ముందు ఏబీవీపీ నాయకుల ధర్నా**



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలోని నోడల్ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. విద్యార్థి సంఘాలను క్యాంపస్ లోకి రానివ్వకుండా అధికారులు జారీచేసిన సర్క్యులర్‌ను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ స్థానిక నోడల్ అధికారి తెలంగాణ రాష్ట్రంలోనే ఏ జిల్లాలో లేని విధంగా విద్యార్థి సంఘాలను కళాశాల క్యాంపస్‌లోకి రానివ్వకుండా కలెక్టర్ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని, ఈ యొక్క చర్యను ఏబీవీపీ వ్యతిరేకిస్తుందన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల కాలంలో ఏ అధికారులు ఏ రాజకీయ పార్టీ చేయని చర్య మనయొక్క గదహీనమైన చర్యగా భావిస్తూ భారతదేశంలో రాజ్యాంగంను అమలపరుస్తున్న ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాని కి వ్యతిరేకంగా మాట్లాడవద్దని ప్రభుత్వ అధికారులే రాష్ట్రాన్ని పరిపాలించే ప్రభుత్వాలకు కొమ్ము కాయడం హేయమైన చర్య అదేవిధంగా ఎక్కడ లేని చర్యలను గద్వాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో గొంతు ఎత్తి తన యొక్క గోడును వినిపించుకునే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని, ఆ హక్కును కాలరాసే విధంగా మళ్లీ జిల్లాలో ఎమర్జెన్సీ కాలాన్ని తలపించే విధంగా చర్యలు తీసుకోవడం సరికాదని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఏబీవీపీ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు అనేక విద్యార్థి, దేశ సమాజ సమస్యలపై అవగాహనను కల్పిస్తూ విద్యార్థులను కళాశాల క్యాంపస్ లోనే వ్యక్తిని నిర్మాణం చేస్తూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అలవరుస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతుందని కావున స్థానిక డీఈవో జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే విరమించుకోవాలని లేనియెడల రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ రాజకుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి నరేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి సురేష్, నగర ఉపాధ్యక్షులు నరేష్, నగర కార్యదర్శి పద్మశ్రీ, ఎం.ఏ.ఎల్.డీ. కాలేజ్ అధ్యక్షులు గుండిమి రఘువంషి, తేజ, మురళి, సత్య రెడ్డి, నితిన్, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించండి

**- జిల్లా వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ మండల్ స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ గౌడ్**



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని జిల్లావెటర్నరీ జాయింట్ డైరెక్టర్ మండల్ స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ గౌడ్ వసతి గృహ సంక్షేమ అధికారి మరియు ప్రిన్సిపల్ పద్మకు తెలిపారు, శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వగిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,హాస్టల్స్ లోని స్టోర్ రూమ్ స్టాక్ రిజిస్టర్,మెడికల్ చెక్ అప్ రిజిస్టర్, టెస్టింగ్ రిజిస్టర్‌పరిశీలించారు,వంట గదిలోని బియ్యాన్ని కూరగాయలను పరిశీలించారు, అలాగే లెట్రిన్ బాత్రూంలని పరిశీలించి విద్యార్థులకు మలమూత్రాలు వాసన రాకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు, విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో పాటు మంచిగా చదువుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిం చాలి భోజనానికి ముందు చేతులు మొఖంను శుభ్రంగా కడుక్కోవాలి మీరు ఆరోగ్యంగా ఉంటేనే మంచిగా చదువుకోగలుగుతారు అని ఇన్చార్జి డిటిడిఓ జనార్ధన్, ఏటిడిఓ చిన్యాయక్ విద్యార్థులకు తెలిపారు, ఆశ్రమ పాఠశాలలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని విద్యార్థులకు. పౌష్టికా హారాన్ని అందిస్తున్నారని తెలిపారు,వసతి గృహాన్ని పాఠశాలని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,వసతి గృహ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- మంత్రి జూపల్లి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశానుసారం మరికల్ గ్రామ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల అందజేత**

**- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చెక్కుల పంపిణీ మరికళ్ళ గ్రామ కాంగ్రెస్ నాయకుడు మడ్డి ఇమాన్ గౌడ్**



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మరికల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశాలతో శనివారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులైన కాకం జయమ్మ, పుట్ట కళావతమ్మ, మారేడు కురవమ్మ, కాక చిట్టెమ్మలకు రూ 4,00048 రూపాయల విలువైన చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు అభివృద్ధి చెందాలని పెద్దకొత్తపల్లి మహిళా సంఘానికి ఆర్టీసీ బస్సును మంజూరు చేసిన ఘనత మంత్రి జూపల్లికి దక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మార్గదర్శనంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని, అందుకు అనుగుణంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. లబ్ధిదారులు కాకం జయమ్మ పుట్ట కళావతమ్మ మారేడు కురువమ్మ కాక చిట్టెమ్మలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి జూపల్లి కి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పుట్ట కృష్ణవేణి రాములు, ఎండి హబీబ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి నిరంజన్, బొల్లె నరసింహ, కాంగ్రెస్ నాయకులు మారోజు నరేంద్ర చారి, ఎండి కాజా, డా. నిరంజన్, మారేడు నారాయణ, పుట్ట రాములు, కాకం నరసింహ పాల్గొన్నారు.

## ఎర్రజెండాతోనే ప్రజలకు మేలు
### సీపీఐ జాతీయ సమితి సభ్యులు చాడ వెంకటరెడ్డి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎర్రజెండా తోనే ప్రజలకు మేలు జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాగర్‌కర్నూలు జిల్లా మూడవ మహాసభలు శనివారం స్థానిక శుభం గార్డెన్‌లో రెండవ రోజు ప్రతినిధుల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు వార్ల వెంకటయ్య, బి. శ్రీనివాస్, వెంకటమ్మ లు అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం సాగించే పార్టీగా సీపీఐ ముందడుగు వేస్తోందని చెప్పారు. మత రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రజల అవసరాలకే ప్రాధాన్యతనిస్తూ, నూతన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా ప్రజల కోసం అనేక బలిదానాలు త్యాగాలు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సభ్యులు హెచ్ ఆనంద్, జీ ఎస్.ఎండి ఫయాజ్, కేశవులు గౌడ్, డియచ్పియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేపాక అనిల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ.నరసింహ, యేసు, విజేయుడు, ఇందిరమ్మ, ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, పులిజాల పరశురాములు, డాక్టర్ శ్రీనివాసులు ఉన్నారు.

## మహమ్మద్ హుస్సేన్ పల్లి బీటీ రోడ్డుకు మోక్షం ఎప్పుడో...



**మూసాపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి బీటీ రోడ్డుకు నోచుకోవడం లేదు. గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మహ్మద్ హుస్సేన్ పల్లి రోడ్డుకు 3 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. 2019 లో అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతలోనే ఎన్నికలు రావడంతో పనులు ఆగాయి. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల టెండర్ దక్కించు కున్న కాంట్రాక్టర్ కాకుండా మరొక వ్యక్తికి కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది గత రెండు నెలల క్రితం మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంట్రాక్టర్ తిరిగి భూమి పూజ చేశారు. అనంతరం కాంట్రాక్టర్ రెండు రోజులపాటు పనులు చేయించి ముఖం చాటేశాడు గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయంగా ఉండడంతో వర్షం పడటం వల్ల వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు అంటున్నారు. పాలకులు మారిన తమ గ్రామ ప్రధాన రహదారి అడుగు కో గుంత పడి అధ్వాన్నంగా ఉందని గ్రామస్తుల నుండి విమర్శలు వినవస్తున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## సిపిఐ కార్యకర్త మృతి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** దేవల్ తిరుమలాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ కార్యకర్త కేశంపేట శ్రీనివాసులు మృతి చెందిన సంఘటన గ్రామంలో తీవ్ర విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే నిన్న కల్వకుర్తిలో జరిగిన సిపిఐ జిల్లా మూడో సభలకు దేవుని తిరుమలపురం గ్రామం నుండి కేశంపేట శ్రీనివాసులు కార్యకర్తలు నాయకులతో కలిసి కల్వకుర్తి మీటింగ్ కు వెళ్లారు. అక్కడ మీటింగ్ జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలడంతో తోటి కార్యకర్తలు వెంటనే అప్రమత్తమై హుటా హుటిన కల్వకుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం గ్రామ మాజీ సర్పంచ్ సత్యం కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు తెలియజేయగా, మాజీ ఎంపీపీ వెంటనే స్పందించి శనివారం గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీనివాసులు ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతుగా కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి శ్రీనివాసులు యాదవ్, సిపిఐ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరి టీచర్లుగా అంగన్వాడీ టీచర్లను తీసుకోవాలి
### - ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంత్రికి అంగన్వాడీ టీచర్ల వినతి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాద్‌లోని శిశు సంక్షేమశాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు సీతక్క అనసూయను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి ప్రభుత్వం త్వరలో తెబోతున్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్వహణ కోసం ప్రీ ప్రైమరి టీచర్స్‌గా అంగన్వాడీ టీచర్లను తీసుకోవాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా అంగన్వాడీ ఉద్యోగులుగా గౌరవ వేతనంతో పనిచేస్తూ ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలోకి తీసుకెళ్లడమే కాకుండా అనేక అదనపు ప్రభుత్వ కార్యక్రమాలను చేస్తున్నామని ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరి పాఠశాలల నిర్వహణకు వేరే వాలంటీర్లను నియమించడం కోసం జిఓ ను తేవడం జరిగిందని దానిని రద్దు పరచాలని, అంగన్వాడీ ఉద్యోగులు డిగ్రీలు, పీజీలతో పాటు ప్రీ స్కూల్ ట్రయినింగ్లు, జాబ్ కోర్స్ అర్బీ ట్రైనింగులు, ప్రీ స్కూల్ కార్యక్రమాల మీద పూర్తి అవగాహనా ఉన్నందున అర్హులైన అంగన్వాడీ ఉద్యోగులను నియమించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) తదుపరి కార్యచరణను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు సౌధామిని, ఇందిరమ్మ, శ్రీలత, అనంత లక్ష్మి, సువర్ణ, వెంకటలక్ష్మి, శైలజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడండి



**ఐజ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ, నాయకులతో కలిసి తహసిల్దార్ జ్యోతి కి వినతి పత్రం శనివారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణం లోని "ప్రభుత్వ భూమికి సంబంధించిన 936 సర్వే నెంబర్" లో పోలీస్ స్టేషన్ కు ఎదురుగా బుడగ జంగాల కాలనీలో "3 ఎకరాల ప్రభుత్వ భూమిని" అక్రమంగా ఒక వ్యక్తి కబ్జా చేసుకున్నాడని, వ్యవసాయం చేసుకోవడానికి గత 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఆ భూమిని ఇచ్చింది. ఆ భూమిలో సాగు చేయకపోవడంతో కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఆ వ్యక్తి పేరున ఉన్న భూమిని రద్దు చేసింది. అయితే కబ్జాదారుడు కోర్టుకు వెళ్లి నాకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని అన్యాయంగా లాక్కున్నారు, తిరిగి ఇప్పించండి అని కోర్టును ఆశ్రయించాడు. "ఇదేమిటో పరిశీలించండి అని మాత్రమే కోర్టు కలెక్టర్ కార్యాలయానికి లేఖ పంపింది". ఏమి జరగకముందే కబ్జాదారుడు ఆ మూడెకరాల భూమిలో బోర్డు పెట్టి, ఇది నాకు కోర్టు ఇచ్చింది ఎవరైనా ఈ స్థలంలోకి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే ఆ వ్యక్తికి మూడు ఎకరాల భూమిని తిరిగి ఇచ్చారా లేదా అన్న విషయం తెలియదు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఆ భూమిని సాగుచేసుకోవాలి కానీ కబ్జాదా రుడు ఆ పొలం లో మట్టిని తోలి, ఎత్తుగా చేశాడు. దానివలన బుడగ జంగాల కాలనీ భారీ వర్షాలకు మునిగిపోయే అవకాశం ఉన్నది. కబ్జాదారుడు ఆ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించే ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తుంది. అందుకనే ఆ మట్టిని తోలాడని, అధికారులు ఆ బోడ్డు ని మరియు మట్టిని తొలగించవలసిందిగా కోరుచున్నాము. ఒకవేళ ఆ భూమిని ప్రభుత్వం సదరు వ్యక్తికి కేటాయించినట్లయితే, "మిగతా వారికి మరియు పత్రిక విలేకరులకు కూడా భూమిని కేటాయించాలి. తమరు స్పందించ కుంటే, ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని, మీకు తెలియజేస్తున్నామని అన్నారు. బి.నాగరాజు, వెంకటేష్ యాదవ్, వీరయ్య చారి, కే.రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యం కోసమే సీపీఐ పోరాటం
### - సీపీఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి.
### - సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు



**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** ప్రజా చైతన్యం కోసమే నిరంతరం సిపిఐ పోరాటం చేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐజిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గద్వాల పట్టణంలోని ఈనెల 7వ తేదీన వాల్మీకి భవన్ జరిగే సిపిఐ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు తరలి రావాలని ఈ మహాసభలో గత కార్యక్రమాల సమీక్ష భవిష్యత్ కార్యక్రమాలు పోరాటాలకు నాంది పలికే విధంగా చర్చించి జిల్లా అబివృద్ధికి ప్రజలకు ఉపయోగ పడేవిధంగా నిర్ణయాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడిదారులతో చేతులు కలిపి దేశంలో సంపదను దోచిపెట్టి దేశానికి తీవ్ర నష్టం సంక్షోభం వాటిల్లే విధంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశ ఐక్యతకు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు బీజేపీ కేంద్ర పాలకులు తీరని హాని తలపెట్టి, ప్రజల మధ్య కులాల, మతాల పేర్లతో అల్లర్లను రేకెత్తిస్తున్నారనీ మండిపడ్డారు. అందువలన ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే, ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అందుకోసమే సిపిఐ జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు, రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సిపిఐ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా సమితి సభ్యులు జి రంగన్న, గద్వాల మండల కార్యదర్శి ఖాసిం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రవి,రామాంజనేయులు ,తిమ్మప్ప, గోకారి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా అరికట్టాలి
### - బీజేపీ మండల నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్



**చారకొండ:మేజర్‌న్యూస్:** మండలంలోని ఇసుక మాఫియ పైన సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇసుక మాఫియా రెచ్చిపోతుందని అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక మాఫియా పగలు రాత్రి తేడా లేకుండా జెసిబి , ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకను సరిహద్దులు దాటించేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు .ఇసుక మాఫియాను ప్రశ్నించి అడ్డుపడిన వారి పైన దాడులకు పాల్పడుతున్నారు. ఇసుక మాఫియా చేస్తున్న వారిని అధికారులు గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇసుక మాఫియా వల్ల భూగర్భ జలాలు తగ్గి త్రాగునీటి సమస్య ఏర్పడుతుందని ఈతా తాటి తాటి వనాలు ఎండిపోయి గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని గతం నుండి పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయాలని బిజెపి మండల నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్ కోరారు.

## బిల్డర్స్ డెవలపర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులుగా చెరుకుపల్లి రాజేశ్వర్



**పాలమూరు మేజర్ న్యూస్:** కన్పడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (%జ=జుణూ ×%) బిల్డర్స్ డెవలపర్స్ ఆర్గనైజేషన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త చెరుకుపల్లి రాజేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్రెడాయి రాష్ట్ర ఉపాధ్యక్షులు బేక్కరి రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చెరుకుపల్లి రాజేశ్వర్ ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాఘవేందర్ గౌడ్, అంబటి మణిదీప్ , అబ్దుల్ ఖాదర్, భోగ కోదండపాణి, జనరల్ సెక్రెటరీగా కడుదాస్ రాజేష్, జాయింట్ సెక్రటరీలుగా కృష్ణ బాబు , మొహమ్మద్ సిరాజ్, తిరుపతి రెడ్డి, ట్రెజరర్ గా మన్యం రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా రామచంద్ర రావు, రాజ్ కుమార్ రెడ్డి, మయూర్ పటేల్ లు ఎన్నికయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్త.. వివిధ రంగాల్లో తనదైన శైలిని ప్రదర్శించిన చెరుకుపల్లి రాజేశ్వర్ ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు మొక్కల పెంపకంతోనే నాణ్యమైన ఆక్సిజన్ లభించి మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి అన్నారు శనివారం కళాశాల విద్యార్థిని. విద్యార్థులు లెక్చరర్స్ సంయుక్తంగ మొక్కలు నాటారు వన మహోత్సవం కార్యక్రమాన్ని పరిష్కరించుకుని అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు కలసి కళాశాల మైదానంలో, వివిధ రకాల పండ్ల చెట్లను, పూల మొక్కలను, వివిధ ఇతర రకాల మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల మైదానంలో చెట్లను నాటడం వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. చక్కటి వాతావరణం తో పాటు, మంచి ఆక్సిజన్ లభిస్తుంది, పచ్చని చెట్ల వల్ల మనమందరం ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆయా సీజన్లో మంచి పండ్లు కాస్తాయని వాటిని తినడం వల్ల మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. చెట్లు కళాశాల ప్రాంగణంలో ఉండడం మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండి చదువుకోడానికి బాగుంటుందని తెలిపారు. చెట్లు నాటే కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు కృష్ణకుమారి, హనుమంత్ రెడ్డి, కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, శిల్ప, బోధ నేతర సిబ్బంది కరుణాకర్, విమలాదేవి, వెంకటేష్, మద్దిలేటి, వేణు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి ఎంపీడీఓ భాస్కర్



**ఐజ మేజర్ న్యూస్ :** రాజోలి మండలం ముండ్లదిన్నె గ్రామములో ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు రాజోలి ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. గ్రామంలో ఇంక ఎవరైతే నిర్మాణాలు చేపట్టలేదో అందరూ నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు తెలిపారు. ఇండ్లు నిర్మించడానికి ఎవరికైతే ఇసుక కొరత ఉందో వారు ఆన్లైన్లో ఇసుకను బుక్ చేసుకుని తెచ్చుకోవచ్చని లబ్దిదారులకు తెలిపారు. గ్రామంలో తిరిగి పారిశుధ్య పనులను కూడా పరిశీలించడం జరిగింది. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వరీ, పెద్దింటి నాగేష్, దేవరాజు, ఆంజనేయులు గౌడ్, దస్తగిరి, బాబు, విజయులు, లవాను, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు బోర్ మోటర్ ను ప్రారంభించిన జిల్లా నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం ఎల్లిగండ్ల గ్రామంలో ఆ గ్రామానికి చెందిన హరి సహకారంతో నూతనంగా వేసిన బోరు మోటర్ ను శనివారం రోజున జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గ్రామ ప్రజలు నీటి కొరత తో ఎక్కడ ఇబ్బందులకు గురి కారాదని ముందు ఉద్దేశంతోనే దాత హరి సహకారంతో నూతనంగా బోరు వేయించి మోటార్ బిగించి గ్రామస్తులు ఆధ్వరంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్యపై కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మున్ననూరు గ్రామానికి చెందిన దాసరి కురుమూర్తి వ్యవసాయ పొలం దగ్గర చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందడంతో తల్లి దాసరి మంతమ్మ శనివారం ఉదయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## ప్రజలు భయాందోళనకు గురికావద్దు : జిల్లా ఎస్పీ

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నేరాల పట్ల ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కావద్దని పోలీస్ శాఖ వారికి ఎప్పుడు రక్షణగా ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి అన్నారు శనివారం దేవరకద్ర పరిధిలోని చౌదర్పల్లి గ్రామ శివారులో ఉన్న కోళ్ల ఫారంను ఎస్పీ పరిశీలించారు. గత నెలలో ఇక్కడ కోళ్ల దొంగతనాలు జరగడంతో ఆ కేస్ పరిశీలనలో భాగంగా స్థానిక పోలీసులతో కలిసి కోళ్ల ఫామ్ ని పరిశీలించి, కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణ ఎస్ఐ నాగన్నలు పాల్గొన్నారు..

## వనపర్తి పట్టణ మహిళా ఆర్యవైశ్య అధ్యక్షురాలు పిన్నం వసంత ఏకగ్రీవ ఎన్నిక



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శనివారం రోజు శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ మహిళా ఆర్యవైశ్య అధ్యక్షురాలు పిన్నము వసంత ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తిన్నాం వసంత గతంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు వనపర్తి దిగ్విజయంగా అమ్మవారి పూజలు చేయడం విజయదశమి వినాయక చవితి అమ్మవారి పూజలు ఘనంగా నిర్వహించారు కాబట్టి ఆమెను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ గౌరవ అధ్యక్షులు నాగబండ్ యాదగిరి అల్లంపూర్ జోగులాంబ వాసవి అన్నపూర్ణ నిత్యాన్న సత్రం ఉపాధ్యక్షులు పూరి బాలరాజు ఆర్యవైశ్య సంఘం పెద్దలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది మహిళా అధ్యక్షురాలు పిన్నాం వసంత మాట్లాడుతూ వనపర్తి మహిళా అధ్యక్షురాలు నాకు బాధ్యత ఇచ్చినందుకు వనపర్తి పట్టణ అధ్యక్షుడికి ఆర్యవైశ్య వనపర్తి సంఘం అధ్యక్షుడు బచ్చు రాము కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది వనపర్తి ఆర్యవైశ్య సంఘం కులదేవతైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యము నిరంతరం పూజలు చేయడానికి నా సాయి శక్తుల అమ్మవారి దీవెనలతో పూజలు కార్యక్రమాలు చేయడం తెలపడం జరిగింది.

## 29 వ వార్డులో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 29 వ వార్డు కు చెందిన రిటైర్డ్ ఆర్టీసి ధర్మన్న అనారోగ్యం బాగలేకపోడంతో ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరార్శించడం జరిగినది. వనపర్తి పట్టణం , 29 వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి భాగ్యరాజు వాళ్ళ అమ్మ కలవతమ్మ కి కణీ రీప్లేసెమెంట్ సర్జరీ (మోకాలు కీలు మార్పిడి సర్జరీ)కావడంతో ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరార్శించడం జరిగినది. వనపర్తి పట్టణం 29 వ వార్డు కు చెందిన సయ్యద్ జమీల్ తల్లి బాగలేకపోడంతో ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరార్శించడం జరిగినది.మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,ఉంగ్లం తిరుమల్, నీల స్వామి, చిట్యాల రాము, యువ నాయకులు ఆలిం, నందిమల్ల సుబ్బు,రాహుల్ ముద్దసర్,సంతోష్,ముని కుమార్, సతీష్,శివ గౌడు,లక్ష్మణ్ గౌడ్, కడుకుంట్ల వెంకట్ సాగర్ వార్డు పెద్దలు నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద జట్రంలో శనివారం కంప్యూటర్ ల్యాబ్ ను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ ప్రారంభోత్సవం చేశారు. ఇటీవల ప్రభుత్వం అందజేసిన 10 కంప్యూటర్లను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కూడా కంప్యూటర్ ఆధారిత విద్యను బోధించడం ద్వారా విద్యార్థులు పాఠశాలకు ఆసక్తిగా వస్తారని తెలిపారు. కంప్యూటర్ విద్య ద్వారా శాస్త్ర, సాంకేతికతకు సంబంధించిన ప్రాథమిక అంశాలను బాల్యం నుండే నేర్చుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకట్ రెడ్డి, రఘువీర్ నామాజీ, బస్వరాజ్, వెంకట్రాములు, అనిల్, గోపాల్, బాలప్ప, కృష్ణయ్య, తిరుమలేష్, సురేష్ పవార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన జబ్బియా సుల్తానా గత నాలుగు నెలల క్రితం ఆమె పై మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శ్రద్ధ ఫౌండేషన్ ముంబై సభ్యులు మిస్సింగ్ బాధితురాలిని శనివారం ఎస్సై రమేష్ కు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ తో పాటు బాధితురాలు కుటుంబ సభ్యులు ముంబై ఫౌండేషన్ సభ్యుల కు కృత జ్ఞతలు తెలిపారు.

## రిజర్వేషన్లు అమలు చేయలేకే కాంగ్రెస్ డ్రామాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్లు ఇవ్వలేక కాంగ్రెస్ పార్టీ సి ఎం రేవంత్ రెడ్డి డిల్లీ డ్రామా ఆడుతున్నారని ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకుడు కెంచె శ్రీనివాసులు ఒక ప్రకటనలో విమర్శించారు. కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలోనూ బిసి లని మోసం చేస్తున్నదని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లను జోడించి అసెంబ్లీ తీర్మానం,ఆర్డినెన్సు నాటకాలు ఆడుతు సి ఎం.కాంగ్రెస్ పార్టీ బిజెపి పై బట్టకాల్చి వేసే కుట్ర చేస్తున్నదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే బి సిల్లో ముస్లింలను తొలగించి తీర్మానం చేయాల్సింది అన్నారు. లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగం ప్రకారం 73,74 సవరణల ప్రకారం అనుకున్న రిజర్వేషన్లు అమలు చేయవచ్చని అన్నారు.ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అన్నారు.ఆర్డినెన్సు జారీ చేయడంతో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. కానీ రిజర్వేషన్లు అమలు చేసే ఇష్టం లేక బిసి లను మోసం చేస్తున్నదని విమర్శించారు.కాంగ్రెస్ కుటిల నీతి నీ ప్రజలు గుర్తిస్తున్నారనీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మానవ మనుగడకు మొక్కలే ఆధారం



**ఊట్కూర్ మేజర్న్యూస్:** మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని మై భారత్ డిస్టిక్ ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ అన్నారు శనివారం ఊట్కూర్ మండల పరిధిలోని ఎడివెల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన " ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత తమ తల్లి పేరు పైన ఒక మొక్కను నాటించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్పన మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత మొక్కలు నాటి వదిలేయకుండా సంరక్షించాలన్నారు అనంతరం మొక్కల అవశ్యకతను విద్యార్థులకు వివరించారు కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మై భారత్ ను అభినందించారు.అనంతరం మై భారత్ డైరీలను అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, ప్రవళిక, నరేష్ ,సోహెల్, స్వరూప్ రాజ్ , వెంకట్ రాములు, యువశక్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయాల్లో గ్రామపంచాయతీలు : బిజ్వారం శ్రీనివాస్ గౌడ్



**మల్దకల్ మెజర్న్యూస్:** గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని బిజ్వారం గ్రామం చెందిన శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆయన సూర్య రిపోర్టర్కు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సమస్యలతో గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ఈ సమస్యలకు ప్రధాన కారణం గ్రామపంచాయతీ కార్యదర్శులకు స్పెషల్ ఆఫీసర్లకు సమన్వయం లేకపోవడం మే కారణమని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ నుండి దోమల నివారణకు ఏ ఒక్క గ్రామంలో దోమల మందు, బీచ్ పౌడర్ చెల్లించలేదని ఆయన అన్నారు. గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామంలోని వీధి రోడ్లకు మొరం పోయించాలని అన్నారు. తక్షణమే స్థానిక సమస్యలు పరిష్కరించుకుంటే ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికాక తప్పదని వారు హెచ్చరించారు.

## రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ నిధులు జమ

### - మోదీకి ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎంపీటీసి అంజిలయ్య



**దామరగిద్ద మేజర్ న్యూస్:** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి మూడు విడతల్లో ఆరు వేల రూపాయలు ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందే అయితే శనివారం రైతుల ఖాతాల్లో 20 వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన సందర్భంగా మాట తప్పకుండా సక్రమంగా నిధులు కేటాయిస్తూ రైతు లేనిదే రాజ్యం లేదు అనే నినాదంతో రైతుల బాధ తెలిసిన వ్యక్తిగా దేశంలోని రైతులందరికీ నిధులు కేటాయిస్తూ రైతులతో ఒక పెద్ద కొడుకు లాగా తన బాధ్యత నెరవేరుస్తూ నిధులు కేటాయించినందుకు ప్రధానమంత్రికి బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాజీ ఎంపీటీసీ అంజిలయ్య ప్రజలందరి తరపున కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

## అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి
### - చైల్డ్ లైఫ్ ఇన్చార్జి మల్లీశ్వరి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని చైల్డ్ లైఫ్ ఇన్చార్జి మల్లీశ్వరి తెలిపారు. శనివారం పట్టణంలోని సావిత్రి బాయి పూలే ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ అధ్యర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ కల్వకుర్తి ఇంచార్జి మల్లీశ్వరి మాట్లాడుతూ విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో చాటింగ్ చేయడం ఫోటోలు షేర్ చేయడం, మాట్లాడటం చేయకూడదని సూచించారు, చైల్డ్ మ్యారేజ్ కి ఒప్పుకోకూడదని అవసరము అయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేయాలని, చైల్డ్ లేబర్గా మారవద్దని పలు సూచనలు చేశారు, కళాశాల యాజమాన్యం రాజేందర్ మాట్లాడుతూ సమాజం మహిళల పట్ల విద్యార్థుల పట్ల గౌరవభావంతో ఉండాలని ప్రతి ఒక్కరిని సమాన దృష్టి తో చూడాల న్నారు, సోషల్ మీడియా తో జరుగుతున్న అనర్థాల నుండి తమను తాము రక్షించుకోవాలని విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నవీన్, ప్రవల్లిక, సిద్దార్థ, అమీర్, హీనా, గోపాల్ ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బోయపల్లి ప్రాథమిక, పాఠశాల జడ్.పి ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి సందర్శించారు. ప్రాథమిక పాఠశాల తరగతి గదులను పరిశీలించారు విద్యార్థులతో సంభాషించారు విద్యార్థులు చక్కగా అభినయ గేయాలు పాడినందుకు వారిని అభినందించారు. తెలంగాణ మోడల్ పాఠశాలగా ఎంపిక విషయం లొ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక కేంద్రం ను పరిశీలించారు. జడ్పీహెచ్‌ఎస్ బోయపల్లి ప్రధానోపాధ్యాయురాలు కవిత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం హరినాథ్,లు ఉన్నారు.

## ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి : ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – కేజీబీవీ మల్దకల్ నందు హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు తెలుగు హిందీ ఆంగ్లం విషయాలకు సంబంధించిన హెల్పింగ్ హాండ్స్ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే విధంగా కృషి చేయాలని కోరడమైనది.హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్‌ఆర్గనైజర్స్ రత్న సింహా రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు తమ వంతు సహాయంగా ఈ సంవత్సరం హెల్పింగ్ హాండ్స్ మెటీరియల్ అందజేస్తున్నామని ప్రతి విద్యార్థి మెటీరియల్ లను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ట్రస్టు సభ్యులు రత్న సింహారెడ్డి ని మండల విద్యాధికారి జి సురేష్ పాఠశాల తరఫున సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన అంబేద్కర్ కళాభవన ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** నూతన అంబేద్కర్ కళాభవన ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డికి అంబేద్కర్ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షులు దేవయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంఘం సీనియర్ నాయకులు బరిగెల వెంకటయ్య , బాలు ,రమేష్ ,సురేష్, వీరితోపాటు మాజీ ఎంపీటీసీలు సంపత్ కుమార్, గౌస్, నాయకులు అశోక్, నరసింహ తదితరులు ఉన్నారు.

# ఉదండపూర్ నిర్వాసితుల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

- నిర్వాసితులకు 175 కోట్లు విడుదల
- నేడు ముంపు గ్రామాల ప్రజలతో సహపంక్తి భోజనాలు
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మిస్తున్న ఉదంపూరు రిజర్వాయర్ కు భూములు ఇచ్చిన ముంపు గ్రామాల ప్రజలకు గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఏకంగా 175 కోట్ల రూపాయల ను విడుదల చేసిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం జడ్చర్ల నియోజక వర్గంలో నీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అసెంబ్లీలో మొదటిసారి నిర్వాసితుల కోసం మాట్లాడానని వారికి అర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పరిహం పెంచేందుకు మాట్లాడిన విషయం గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తం కుమార్ రెడ్డిల సహకారంతో గత ఏడాది సెప్టెంబర్ నెలలో 45 కోట్ల రూపాయలు, ఈ ఏడాది జనవరి నెలలో 30 కోట్ల రూపాయలు వచ్చాయని అన్నారు. ఇటీవల నారాయణపేట బహిరంగ సభలో ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు 175 కోట్లు విడుదల చేశారని అన్నారు. ఇవే కాకుండా తాను పెంచి ఇప్పిస్తామన్న అర్ అండ్ ఆర్ ప్యాకేజ్ నిధులకు సంబంధించిన ఫైల్ గురించి మంత్రి భట్టి విక్రమార్క తో మాట్లాడానని లా డిపార్ట్ మెంట్ లో పెండింగ్ లో ఉందని త్వరలోనే క్లియరెన్స్ వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఇప్పుడూ అకౌంట్లో నిధులు పడుతున్న వారికి కూడా పెంచిన తర్వాత ఆ నష్ట పరిహారం కూడా వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. దీంతో పాటు నిర్మాణాల కోసం ఇంకా 600 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందన్నారు. నిధులు మంజూరు చేసిన రోజు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఫోన్ చేసి ఉదండపూర్ ప్రజలకు తన తరుపున భోజనాలు పెట్టించామని చెప్పాడని అలాగే ఉమ్మడి పాలమూరు జిల్లా బిడ్డగా తాను ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి తీరుతానని చెప్పినట్లుగా తెలిపారు. డిసెంబర్ 9 వ తేదీ వరకు అర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ డబ్బులు పూర్తి స్థాయిలో నిర్వాసితులకు ఇవ్వడం జరుగుతుందని వారికి పునరావాస ప్లాట్లను ఇస్తామన్నారు. ఇప్పుడు ఉన్న గ్రామాలలో త్వరలో ప్రాజెక్ట్ పూర్తిఅయితే నీళ్ళు వస్తాయని అప్పుడు చూసి బాధపడాల్సి వస్తుంది అని అన్నారు. వారిబాధలో కొంత వరకు పాలు పంచుకునేందుకు ఆదివారం పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఉదండపూర్ నిర్వాసితులతో కలిసి భోజనాలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారి త్యాగం వల్ల దాదాపు ఎనిమిది లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. నిర్వాసితుల త్యాగం చరిత్రలో ఎన్నిటికీ మరువలేనిదని అన్నారు. నిర్వాసితులలో కొందరు సర్వేకు సహకరించక పోవడంతో కొంత మందికి ఆలస్యంగా నిధులు విడుదల జరుగుతాయని అన్నారు. నేడు నిర్వహించబోయే బోజనాల కార్యక్రమంలో ముంపు గ్రామాల ప్రజలందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## జోరుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో శనివారం రోజు నర్వ మండల కేంద్రంలోని కల్వాల్, రాంపూర్, ఉందేకోడు, సిపూర్, పాతర్చెడు, నర్వ, కొత్తపల్లి, వివిధ గ్రామాలలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎన్నో ఏళ్ల కల నెరవేరినందుకు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, రాంపూర్ పంచాయతీ కార్యదర్శి బట్టు మూర్తి, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల యువజన అధ్యక్షులు అశోక్ గౌడ్, కల్వాల్ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి విజయ్ కుమార్, డబ్బా నర్సింలు, చంద్రకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాకేష్, వివిధ గ్రామాల డీలర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలి : టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని లింగసానిపల్లి గ్రామంలో పున: నిర్మిస్తున్న శివాలయం, రామాలయాన్ని సందర్శించారు. దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల పునర్నిర్మాణాలు మనసంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విలువైన సంపద అని, వీటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు, భక్తి భావం, శాంతిని పెంచే గొప్ప మార్గమ న్నారు, గ్రామంలో శివాలయం, రామాలయం దేవాలయ నిర్మాణం చాలా పెద్ద ఎత్తున చేపట్టడం సంతోషకరమని సుంకిరెడ్డి తెలిపారు, దేవాలయాల నిర్మాణానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, అనంతరం గ్రామస్తులు, దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు, దేవాలయాన్ని సందర్శించి, అభివృద్ధికి సహకరించడం పట్ల ఆనందంగా ఉందన్నారు, స్వామివారి ఆశీస్సులతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సంగెం రాములు, శేఖర్ రెడ్డి, వినోద్ రెడ్డి, బృంగి కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సత్యం, శ్రీనివాసాచారి, మల్లయ్య, మనెమ్మ తదితరులు ఉన్నారు.

## వెల్టూర్ గ్రామంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు రేషన్ షాప్ వద్ద గ్రామాల్లో మంజూరైన 45 మంది రేషన్ కార్డులకు పంపిణీ చేయడం జరిగింది. రేషన్ కార్డు రావడం ద్వారా మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. ప్రజా ప్రభుత్వానికి సిఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుండెమోని లింగమయ్య యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బూషిరాజ్ మల్లయ్య, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ లింగమయ్య, మాజీ ఉప సర్పంచ్ దుళ్ళ శ్రీను, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నగంటి బాల్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు అర్జునయ్య, శ్రీను, పార్వతమ్మ, కో– ఆప్షన్ అజీమొద్దీన్ మరియు నాయకులు గుద్దటి బాలరాజు, గోస్కె బాలరాజు, నాగార్జున గౌడ్ మహేష్, జంగిరెడ్డి, కళావతమ్మ, గణేష్, జంగయ్య, జామిల్, కార్తీక్ రెడ్డి, తిరుపతయ్య , రాజు, ఈదమయ్య, రవీందర్ రెడ్డి, శ్రీశైలం, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757